సొసైటీలను వేధిస్తున్న మొండి బకాయిలు

- ఇందల్వాయి, నల్లవెల్లిల్లో రూ. రెండు కోట్లకు చేరువలో..
- నోటీసులతోనే సరిపెడుతున్న అధికారులు
- కొత్త రుణాలకు నిధుల కొరత



రుణాలు చెల్లించని పాలకవర్గ సభ్యులపై వేటు..

నల్లవెల్లి సహకార సంఘం

ఇందల్వాయి: దీర్ఘకాలిక రూపంలో ఉన్న మొండి బకాయిలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరును, సేవలను బలహీన పరుస్తున్నాయి. మండలంలోని ఇందల్వాయి,నల్లవెల్లి సహకార సంఘాలు ఈ మొండి బకాయిలతో నిధుల కటకటను ఎదుర్కొంటున్నాయి. దీంతో సొసైటీలు సకాలంలో బంగారు ఆభరణాలపై రుణాలు, కొత్త మార్ట్‌గేజ్ రుణాలను అందించలేక రైతుల నమ్మకాన్ని కోల్పోతున్నాయి.

చర్యలు శూన్యం..

రెండు సహకార సంఘాల్లో సుమారు రెండు కోట్లకు చేరువలో మొండి బకాయిలు పేరుకుపోయినా అధికారులు మాత్రం చర్యలకు ఉపక్రమించడం లేదు. కేవలం నోటీసులు ఇవ్వడంతోనే సరిపెడుతున్నారని రైతుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మొండి బకాయిదారులకు ఓటీఎస్ (ఏకకాలంలో రాయితీతో కూడిన చెల్లింపు) అవకాశం కల్పించినా సద్వినియోగం చేసుకోకపోవడం గమనార్హం. గత పదేళ్లుగా ఇస్తూ వస్తున్న రుణాలను సకాలంలో వసూలు చేయడంలో పాలకవర్గాలు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

రుణాలు చెల్లించని పాలకవర్గ సభ్యులపై వేటు..

సహకార సంఘాల పాలకవర్గంలో సభ్యులై ఉండి కూడా సమయానుసారం రుణాలు చెల్లించని వారి సభ్యత్వంపై ఇటీవల వేటు పడింది. ఇందల్వాయిలో ఇద్దరు,నల్లవెల్లిలో ఒకరిని డిఫాల్టర్‌గా పేర్కొంటూ తొలగించారు. మొండి బకాయిదారుల్లో ఎక్కువ మంది రాజకీయ నాయకుల అండదండలు ఉన్నవారు, మాజీ ప్రజా ప్రతినిధులు కూడా ఉండటం గమనార్హం.

పతనం అంచుల్లో సహకార వ్యవస్థ..

రుణాలు సకాలంలో వసూలు కాక, మరోపక్క ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమీషన్ డబ్బులు ప్రభుత్వం సక్రమంగా చెల్లించడంలేదు. దీంతో సిబ్బంది జీతాలు,నిర్వహణ భారం ఎక్కువ కావడంతో ఈవ్యవస్థ పతనం అంచుకు చేరుకుందని ఈసంఘాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి



రైతులందరు తాము తీసుకున్న స్వల్పకాలిక,దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించాలి. వడ్డీ రాయితీ పొందడంతో పాటు సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించిన వారవుతారు. కొందరి ప్రయోజనాల కోసం రైతులందరి శ్రేయస్సును పణంగా పెట్టలేము. మొండి బకాయిదారులకు నోటీసులు అందిస్తున్నాం. సకాలంలో రుణాల రికవరికి అధికారులతో కలిసి కృషి చేస్తున్నాం.

–నోముల శ్రీనివాస్‌రెడ్డి, నల్లవెల్లి సొసైటీ చైర్మన్

పార్టీలకతీతంగా ముందుకెళ్లాలి



ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు

సుభాష్‌నగర్: పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు ముందుకు వెళ్లాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం దసరా ఆత్మీయ సమ్మేళనం కిషన్‌గంజ్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీలకతీతంగా మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే, తెలంగాణ రాష్ట్రంలోనే నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ముందుండే సేవలు అందిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉందని ఆయన పేర్కొన్నారు. తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఆర్యవైశ్య సంఘానికి అందిస్తానని భరోసా ఇచ్చారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం నిరంతరంగా కృషి చేస్తున్నారన్నారు. దసరా పండుగను ధర్మం అధర్మంపై గెలుపు సూచికగా జరుపుకుంటామన్నారు. ఆర్యవైశ్య సభ్యులు ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కా దేవేందర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ధన్‌పాల్ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, కోశాధికారి గాలి నాగరాజు గుప్తా, ప్రోగ్రాం కన్వీనర్లు వీరమల్లి రమేష్ గుప్తా, పబ్బరాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి పరామర్శ



లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, నేతలు

నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆయన లక్ష్మీ నర్సమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. రూరల్ క్యాంపు కార్యాలయంలో భూపతి రెడ్డిని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, ఎస్‌డీసీసీబీ అధ్యక్షుడు కుంట రమేష్ రెడ్డి పరామర్శించారు. లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి, పందిమడుగు, దుప్య తాండలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే భూపతిరెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే తల్లి చిత్ర పటానికి నివాళులర్పించారు. ఆయా గ్రామాల పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగు రాజేందర్‌రెడ్డి, రవినాయక్, ఏనుగు రాజారెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి, కిషన్‌నాయక్, జగన్‌నాయక్, బాపురెడ్డి, నర్సయ్య, అంజయ్య, సంతోష్‌నాయక్, గోపాల్‌నాయక్ తదితరులు కలిశారు.

క్లుప్తంగా

11, 12న బహుజన బీడీ కార్మిక సంఘం మహాసభలు

నిజామాబాద్ సిటీ: బహుజ జన బీడీ కార్మిక సంఘం 2వ రాష్ట్ర మహాసభలు ఈనెల 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధి రాములు తెలిపారు. అక్టోబర్ 11న మధ్యాహ్నం 2 గంటలకు పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో బహిరంగ సభ, 12న ప్రతినిధులసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి సీతక్క సైతం హాజరుకానున్నట్లు సిద్ధిరాములు తెలిపారు.

10న పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలి



నిజామాబాద్ నాగారం: ఈనెల 10న జిల్లాకేంద్రంలోని పాత కలెక్టరేట్ వద్ద నిర్వహించే పెన్షనర్ల ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ – రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. నగరంలోని నాందేవ్‌వాడలో పెన్షనర్ భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే మహా ధర్నాకు సంఘీభావంగా జిల్లాకేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు శిర్ప హనుమాన్లు, పురుషోత్తం, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



నిజామాబాద్ సిటీ: ఈ ఖరీఫ్ సీజన్లో పంటలు కోతలకు వచ్చాయని ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొన్ని ప్రాంతాలలో మొక్కజొన్న, సోయా రైతులు ఈ పంటలను అమ్ముకుందామన్న ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆందోళన చెందుతున్నారని అన్నారు. జిల్లాలో సుమారు 52 వేల ఎకరాల మక్కజొన్న పంట వేశారని అకాల వర్షాల వల్ల పంట నష్టపోయి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ సంస్థ, సహకార సంస్థల ద్వారా మద్దతులకు క్వింటాలకు రూ. 2,400 ఇవ్వాలన్నారు. మొక్కజొన్న, సోయా పంటలను కొనుగోలు చేయాలన్నారు. నాయకులు సాయిలు, గోపాల్, శివకుమార్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



సిరికొండ: మండలంలోని పందిమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొంకటి రమేశ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ సమక్షంలో బీజేపీలో చేరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రమేశ్‌కు రాజేశ్వర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి, మండల ప్రధాన కార్యదర్శులు రాజేందర్, ధర్పల్లి బాబురావు, ఉపాధ్యక్షుడు నాగపురం సురేష్, కర్రోల్ల రాజు, కేలోతు రాజు, అజయ్, కిరణ్, మారుతి, దాసు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,23,500	వెండి(కిలో)	1,57,000
22 క్యారెట్స్	1,14,127		– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	50	100	దోసకాయ	30	60
దొండకాయ	40	80	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	40	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	80	160	చిక్కుడుకాయ	50	100
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	50	100			–సుభాష్‌నగర్

విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం



మాట్లాడుతున్న చిరంజీవాచార్యులు

నిజామాబాద్ నాగారం: నగరంలోని విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గీతభవన్‌లో జరిగింది. ఈసందర్భంగా ధర్మపీఠ రాష్ట్ర సంచాలకులు డా.సాములపల్లి చిరంజీవాచార్యులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సాంస్కృతిని సంప్రదాయాలను సనాతన వైభవాన్ని యువతకు అందించడం ముఖ్యమన్నారు. ఆత్మీయ సమ్మేళనం ఉత్తేజం చూస్తుంటే ఇందూరు జిల్లా ధర్మపీఠ నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. భవిష్యత్తు తరాలకు మన వైభవాన్ని చాటడమే ముఖ్యమన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి విశ్వరాజు లక్ష్మణాచారి, వేవా జిల్లా అధ్యక్షులు రాఘవపురం గోపాలకృష్ణ, నర్సింహచారి, సుధాకర్, వెంకటేశం, సుధాకర్, గౌరయ్యాచారి, కట్కం ప్రభు, వెంకటేశం, తర్ప, మండలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

పని చేసే పార్టీలనే గెలిపించాలి



మాట్లాడుతున్న ప్రభాకర్

సిరికొండ: స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పని చేసే పార్టీలనే గెలిపించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నిజామాబాద్ రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్ కోరారు. మండలంలోని రావుట్ల గ్రామంలో పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు–పార్టీ వైఖరి అంశంపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. సదస్సులో ప్రభాకర్ మాట్లాడారు. ప్రజాసమస్యలే ఎజెండగా ఎన్నికల్లో పాల్గొందామని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పిట్ల రామకృష్ణ, దేవరాం, ముత్తెన్న, రమేష్, సురేష్, సత్తెవ్వ, రాజేశ్వర్, కిషన్, దామోదర్, కిషన్, కిషోర్, నారాగౌడ్, రమేష్, సాయన్న, కిషోర్, అనీస్, కిరణ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, దుర్గాప్రసాద్, పద్మ, లక్ష్మీ, సునీత, బాల్‌రెడ్డి, భూమాగౌడ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

తెగిన కల్వర్టు.. మరమ్మతులు ఎప్పుడో..?



దుబ్బాక శివారులో తెగిపోయిన కల్వర్టు

ధర్పల్లి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దుబ్బాక గ్రామం నుంచి ధర్పల్లి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో నాగం చెరువు కట్ట వద్ద భారీ వరద ప్రవాహానికి కల్వర్టు కొట్టుకపోయింది.దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. దుబ్బాక, డీబీ తండా,రేకులపల్లి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావడానికి ఏడో కిలోమీటర్లలో ఇదే ప్రధాన మార్గం. ప్రస్తుతం వాహనాలు స్వల్ప బండ తండా మీదుగా దమన్నపేట్ నుంచి ధర్పల్లికి 12 కి.మీ దూరం తిరిగి వస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణం చేయడానికి ఇబ్బందులు పడుతున్నామని,అధికారులు స్పందించి వెంటనే కల్వర్టు వద్ద మరమ్మతులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి

- ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి
- అభ్యర్థుల ఎంపికపై నాయకులకు సూచనలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

బోధన్: స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ఆదివారం సాలూరలో పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ సర్పంచ్‌ల పదవులకు పోటీకి సన్నద్ధమవుతున్న అభ్యర్థుల ఎంపికపై పలు సూచనలు చేశారు. సమన్వయం, సమిష్టిగా ఎన్నికల్లో ముందుకెళ్లాలని తెలిపారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగెట్ గంగాశంకర్, మండల పార్టీ అధ్యక్షుడు మందర్నా రవి, సాలూర సొసైటీచైర్మన్ అల్లె జనార్దన్,మాజీ చైర్మన్ శివకాంత్ పటేల్, మాజీ ఎంపీటీసీ గాండ్ల పెద్ద రాజేశ్వర్, నాయకులు ఇల్తెపు శంకర్, ముట్టిన్ గంగారాం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలి

ప్రతి ఒక్కరూ దైవ భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. నిత్యం భగవంతుడి నామస్మరణ చేయడంతో జీవితం ప్రశాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎడపల్లిలోని షిర్డిసాయిబాబా ఆలయ 15వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు.ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర శర్మ 20 ఏళ్లుగా మండల కేంద్రంలో షిర్డి సాయిబాబా ఆలయ నిర్మాణం మొదలు అభివృద్ధికి విశేష కృషి చేశారని అభినందించారు.ఈఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్షికోత్సవం సందర్భంగా పలువురు మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు, నిరుపేదలకు నిత్యావసర సరుకుల కిట్లు వితరణ చేయగా, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు శంకర్ నాయుడు, ఎల్లయ్య యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగం, ఏఎంసీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక



సిరికొండ: జిల్లా కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయానికి సిరికొండ సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థి గొల్ల రిశ్వంత్ ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ రావుట్ల నర్సయ్య ఆదివారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశానికి విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. నవోదయకు ఎంపికై న విద్యార్థినికి పాఠశాలలో ప్రిన్సిపాల్ జ్ఞాపిక అందజేసి సత్కరించారు. విద్యార్థి తల్లిదండ్రులు నవీన్, చామంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రివ్యూలో నుడా చైర్మన్ కేశవేణు



నిజామాబాద్‌సిటీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సమీక్షలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హుందాన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు హాజరయ్యారు. తనకు అప్పగించిన సోమాజిగూడ బాధ్యతలను కేశ వేణు వివరించారు. ఓటర్ల మనోభావాలను కేశవేణు ఈ సమావేశంలో వివరించారు.

జిల్లా శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గం



నిజామాబాద్ నాగారం: నగరంలోని సుభాష్ నగర్‌లో జిల్లా శ్రీవైష్ణవ సంఘం సర్వసభ్య సమావేశం సంఘ భవన్‌లో ఆదివారం జరిగింది. ఈసమావేశంలో జిల్లా శ్రీవైష్ణవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సేనాపతి వేణుగోపాలాచార్యులు, ఉపాధ్యక్షులు కలకుంట్ల నరసింహమూర్తి, తులసి మురళీధరాచార్యులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రీధరాచార్యులు, కోశాధికారి కలకుంట్ల శ్రీధర్‌చార్యులు, సహాయ కార్యదర్శి మాకులూరు శ్రీధర్, సంయుక్త కార్యదర్శి భాష్యం కృష్ణమాచార్యులు, కార్యవర్గ సభ్యులుగా సందుగుల శ్రీనివాసాచార్యులు, గోవర్ధన సందీప్, కందాళై విజయకుమార్, గోవిందుల చంద్రమోహన్, సముద్రాల మధుసూదనాచార్యులున్నారు.

ఆరోగ్యం కోసం నడవాలి



జ్ఞాపికతో సన్మానించిన నిర్వాహకులు

నిజామాబాద్ రూరల్: ఆరోగ్యం ఉండటానికి ప్రతి రోజూ అరగంట నడవాలని దామోదర్ దాస్ మలానీ పేర్కొన్నారు. ఆదివారం ఆల్ ఇండియా మార్వారీ యువ మంచ్, నిజా మాబాద్ శాఖ స్థానిక గాంధీ చౌక్ నుండి హరిచరణ్ స్కూల్ వరకు గ్రాండ్ వాకథాన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫోరం అధ్యక్షుడు సందీప్ సర్దా, ఉపాధ్యక్షుడు డాక్టర్ అంకిత్ అగర్వాల్, డిప్యూటీ సెక్రెటరీ రమేష్ పాండే, కోశాధికారి సందీప్ రతి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ కృష్ణ ఉపాధ్యాయ్, ప్రోగ్రాం కోఆర్డీనేటర్ ఆనంద్ మోదాని, మోహిత్ భూటాడలను జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ గ్రౌండ్ వాకర్ గ్రూప్, పాలిటెక్నిక్ గ్రౌండ్ వాకర్ గ్రూప్, అక్షర్‌ధామ్ స్కూల్ వాకర్ గ్రూప్, పాటిదార్ సమాజ్, విశ్వహిందూ పరిషత్ వారు, హిందూ వాహిని,మంచ్ మాజీ సభ్యులు, యువ స్నేహితులు మరియు పెద్ద సంఖ్యలో కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీవేంకటేశ్వర స్వామి కల్యాణం



తాళి బొట్టును చూపుతున్న అర్చకులు



పూజ సామగ్రితో వస్తున్న కమాండెంట్ సత్యనారాయణ దంపతులు

డిచ్‌పల్లి: తెలంగాణ ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్ వద్ద గల లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ దంపతులు సత్యనారాయణ భవాని లు స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్య వాహనము, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ సీహెచ్ సాంబశివరావు, అసిస్టెంట్ కమాండెంట్లు శరత్ కుమార్, సత్యనారాయణ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు సిబ్బంది, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

సుద్దపల్లిలో ఊర పండుగ

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు ఊర పండుగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతిఏటా ఊర పండుగను జరుపుకుంటారని గ్రామపెద్దలు తెలిపారు.



సుద్దపల్లి ఊర పండుగలో గ్రామస్తులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



సిరికొండ: మండలంలోని కొండూర్, తాళ్లరామడుగు, ముషీర్‌నగర్ గ్రామాల్లో ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆ శాఖ అధికారులు ఆదివారం ప్రారంభించారు. సూపర్‌వైజర్ అనీష్, సెంటర్ ఇన్‌చార్జిలు సంతోష్‌నాయక్, కుందేళ్ల శ్రీనివాస్,ప్రవీణ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

ఇందల్వాయి: మండలంలోని గౌరారం గ్రామ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఓ మహిళకు పక్కా ఇళ్లు ఉండగా మళ్లీ ఆమెకు ఇందిరమ్మ ఇంటిని అధికారులు మంజూరు చేసినట్లు గ్రామస్తులు ఆరోపించారు. . 2012 లోనే సదరు మహిళ పక్కా ఇళ్లు నిర్మించుకొని ఇందిరమ్మ ఇంటికింద లబ్ధి పొందిందని, అసలైన అర్హులను కాదని మళ్లీ ఆమెకు ఇంటిని మంజూరు చేయడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో దరఖాస్తుదారులను క్షుణ్ణంగా విచారణ చేయకుండా అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారని, దీంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం పక్కదారి పడుతోందని విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

డిచ్‌పల్లి: మండలంలోని కమలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గౌరు ఎర్రన్న మనవడు సాయి తేజ ఆదివారం మృతి చెందాడు. ఎర్రన్న కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, మాజీ సర్పంచ్ గోపు నడిపన్న తదితరులున్నారు.